# వి.కోటలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పర్యటన

## రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం





**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 08:** వి.కోట మండలంలో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి బుధవారం విస్తృతంగా పర్యటించారు. మన ఊరు -- మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గోన మాకలపల్లి, కృష్ణాపురం గ్రామపంచాయతీలలో ఇంటిం టా తిరిగి ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెండు గ్రామపంచాయతీల పరిధిలో సుమారు రెండుకోట్ల రూపాయ ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. గోనమాకల పల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారం భించారు. గోనమాకలపల్లి నుంచి టి.బండపల్లి వరకు 31 లక్షల రూపాయలతో నిర్మించిన రహదారి, గ్రామంలో 15 లక్షల రూపాయలతో నిర్మించిన రహదారులను ప్రారంభిం చారు. అలాగే మర్రిమాకులపల్లి గ్రామంలో 15 లక్షల రూపా యలు, గోనమాకలపల్లి నుంచి తేట్టు వరకు 58 లక్షల రూపా యలతో నిర్మించిన రహదారులను ప్రారంభించారు. నామాల వంకలో 12 లక్షల రూపాయలు, చిన్నశ్యామ గ్రామంలో 26 లక్షల 60 వేల రూపాయలు, కృష్ణాపురం గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేపల్లి గ్రామం లో 10 లక్షల రూపాయలు, మోట్ల పల్లి గ్రామంలో 26 లక్షల రూపాయలు, కృష్ణాపురంలో 10 లక్షల రూపాయలు, మద్దిరా ల గ్రామంలో 8 లక్షల రూపాయలు, ఏడుగురికి గ్రామంలో 13 లక్షలరూపా యలు, దానమయ్యగారి పల్లి గ్రామంలో 8 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రహదారులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫల కాలను ఆవిష్కరించారు. కృష్ణాపురం గ్రామపంచాయతీలో పలువురు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానిం చారు. దానమయ్యగారి పల్లి వద్ద జన సైనికులు భారీ గజమాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగ తం పలికారు. పర్యటన సందర్భంగా గ్రామస్తులు పలు సమ స్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గోనమాకలపల్లి పాఠశాలలో తాగునీటి శుద్ధి కేంద్రంతో పాటు గేటు ఏర్పాటు చేయాలని విద్యార్థులు వినతి పత్రం అందజేశారు. బండపల్లి గ్రామంలో స్వయం సహాయక సంఘాలసమావేశాల కోసం సభాభవనం ఏర్పాటు చేయాలని మహిళలు కోరారు. తేట్టు గ్రామంలో నీటి ట్యాంకు నిర్మాణం చేయాలని, దెబ్బతిన్న కాలు వలను బాగు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. సమస్య లపై స్పందించిన ఎమ్మెల్యే మండల అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి శుద్ధజలా లు అందించేలా చర్యలు తీసుకుంటామని,గ్రామాల్లో పూర్తిస్థా యిలో రహదారులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బిఆర్ రాంబాబు, రాష్ట్ర గోదాముల సంస్థ నిర్వా హక మండలి సభ్యుడు ఏఎం రంగనాథ్, జిల్లా పార్టీ ఉపాధ్య క్షుడు రామ చంద్ర నాయుడు, జిఎంఎస్ సుబ్బన్న, పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రాజన్నతో పాటు కిషోర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, సోమశేఖర్, ధీరజ్, శబరీష్, సతీష్, మురు గేష్, లక్ష్మణ్, సుబ్రహ్మణ్యంశెట్టి, విశ్వనాథ్, ఈశ్వర్ గౌడ్, నేతా జీ, వెంకటేష్, రవీంద్ర శేషారెడ్డి, శివ, శ్యామబాబు, సురేష్, శ్రీరాములురెడ్డి, ప్రకాశ్, సుబ్బన్న, పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణకు కుప్పం ఆర్టీసీ డిపో చొరవ

## సిబ్బందికి జాగ్రత్తలపై అవగాహన



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 08:** పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో సిబ్బంది ఆరోగ్యా న్ని కాపాడేందుకు కుప్పం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. బుధవారం స్థానిక బస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో క్షేత్రస్థాయి సిబ్బందికి దాహ నివా రణ ద్రావణపు పొట్లాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ తీవ్ర ఎండల్లో విధులు నిర్వహిం చే డ్రైవర్లు, కండక్టర్లు, యాంత్రిక సిబ్బంది నిర్జలీకరణ సమ స్యకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎండ ప్రభావం అధికంగా ఉన్న వేళల్లో తగినంత నీరు తీసుకోవడం, శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా సిబ్బంది ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, చిరునవ్వుతో పలకరించడం ద్వారా సేవా భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగుల పట్ల సహానుభూతితో వ్యవహరించాలని చెప్పారు. వేసవి కారణంగా ప్రయాణికులు అలసట, అసహ నానికి లోనయ్యే అవకాశమున్నందున సిబ్బంది సంయమనం తో వ్యవహరించాలని, వారికి అవసరమైన సమాచారం అంది ంచాలని పేర్కొన్నారు. బస్ స్టేషన్‌లో అందుబాటులో ఉన్న తాగునీరు, ఇతర సౌకర్యాల గురించి ప్రయాణికులకు తెలియ జేయాలని సూచించారు. డ్రైవర్లు అలసటగా అనిపించినప్పుడు కొంతసేపు విశ్రాంతి తీసుకుని ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని, ప్రయాణ సమయంలో ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందిం చాలని లేదా సమీప వైద్యసేవలకు సమాచారం ఇవ్వాలని ఆదే శించారు. సిబ్బంది సంక్షేమం కోసం తీసుకున్న ఈ చర్యలను కార్మికులు, ప్రయాణికులు అభినందించారు. ఈ కార్యక్రమం లో డిపో పర్యవేక్షకులు, కార్యాలయ సిబ్బంది, కార్మిక సం ఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'ధోనికి ఇప్పుడంత సీన్ లేదు..

# ఒత్తిడిలోనూ నావి సరైన నిర్ణయాలే'



సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ హెన్రిచ్ క్లాసెన్ ఆసక్తికర విషయం వెల్లడించాడు. ఒత్తిడిలోనూ తాను సరైన నిర్ణయాలు తీసుకోవడం వెనుక ఓ కంటి డాక్టర్ ఉన్నారన్నాడు. ఐపీఎల్-2026లో సన్‌రైజర్స్ తరఫున నిలకడైన బ్యాటర్‌గా క్లాసెన్ కొనసాగుతున్నాడు.

**రెండు హాఫ్ సెంచరీలు**

గతంలో వికెట్ కీపర్‌గానూ సేవలు అందించిన క్లాసెన్‌కు.. ఇషాన్ కిషన్ (×ంష్టుఅ ఖఅంష్టుఅ) రాకతో ఈ బాధ్యతల నుంచి విముక్తి లభించింది. ఇక ఈసారి నాలుగు లేదంటే ఐదో స్థానంలోనే అతడు బ్యాటింగ్‌కు వస్తున్నాడు. ఇప్పటికి ఆడిన మూడు మ్యాచ్‌లలో వరుసగా 31, 52, 62 పరుగులు సాధించాడు. కాగా సౌతాఫ్రికాకు చెందిన క్లాసెన్ ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తాను విజయవంతమైన, నిలకడైన ఆటగాడిగా కొనసాగడం వెనుక కంటి డాక్టర్ ఉన్నారని క్లాసెన్ తాజాగా వెల్లడించాడు. ఈ మేరకు స్పోర్ట్స్‌స్టార్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..

**ఒత్తిడిలో ఉన్నప్పటికీ సరైన నిర్ణయాలు**

"కేప్‌టౌన్‌లో షెరిల్లీ అనే పేరు గల కంటి డాక్టర్ సూచనలతో నన్ను నేను మెరుగుపరచుకునే ప్రయత్నం చేస్తున్నాను. అక్కడ మేము దీనిని జుఎవ+ఎఎ అని పిలుస్తాము. ఒత్తిడిలో ఉన్నప్పటికీ సరైన నిర్ణయాలు తీసుకోవడంలో ఇది ఉపయోగపడుతుంది. గత ఏడాది కాలంగా నాకు ఇది మంచి ఫలితాలను ఇస్తోంది. నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరిగింది. ఏ విషయంలోనైనా త్వరితగతిన స్పందించి నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాను" అని హెన్రిచ్ క్లాసెన్ చెప్పుకొచ్చాడు. ఇదిలా ఉంటే.. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు ఆడిన సన్‌రైజర్స్ ఒక్కటి మాత్రమే గెలిచింది. తదుపరి చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో శనివారం తలపడనుంది. ఈ నేపథ్యంలో సీఎస్‌కే దిగ్గజం, గాయం వల్ల ఆరంభ మ్యాచ్‌లకు దూరమైన మహేంద్ర సింగ్ ధోని గురించి ప్రస్తావన రాగా..

**ధోనికి ఇప్పుడంత సీన్ లేదు**

"సాధారణంగా అతడు మైదానంలోకి వస్తున్నాడంటే ప్రేక్షకుల నుంచి స్పందన కారణంగా మనం చుట్టుపక్కల ఏం జరుగుతుందో వినలేము. అయితే, ఈసారి అతడు లేడు కాబట్టి ప్రేక్షకులు కాస్త నిశ్శబ్దంగానే ఉంటారు. అది మాకు కలిసి వస్తుంది. అయితే, కెప్టెన్‌గా ధోని గతేడాది కాస్తైనా ప్రభావం చూపినా ఆటగాడిగా మాత్రం పెద్దగా ఆకట్టుకో లేదు. కేవలం ఐదు నుంచి పది బంతులు మాత్రమే ఎదుర్కొ న్నాడు. కాబట్టి ఒకవేళ ఈసారి కూడా జట్టుతో ఉన్నా పెద్దగా

# మంగళ వాయిద్యాల్లో ప్రతిభ చాటుతున్న కృష్ణాపురం యువకుడు





**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 08:** వి.కోట మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన కే.ఎస్. మూర్తి తనయుడు ఉదయ్ కుమార్ మంగళ వాయిద్యాల్లో ప్రతిభ కనబరుస్తూ మండలానికి మంచి పేరు తెచ్చుకుం టున్నాడు. చిన్ననాటి నుంచే సంగీతంపై ఆసక్తి పెంచుకున్న ఉదయ్ కుమార్ మంగళ వాయిద్యాలను అద్భుతంగా వినిపిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాడు. తిరుమల దేవస్థానంలో నిర్వహించే కార్యక్రమాలలో మంగళ వాయిద్యాలను వాయిస్తూ భక్తులను ఆకట్టుకుంటూ పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తున్నాడు. సంప్రదాయ సంగీతాన్ని కొనసాగిస్తూ పలు శుభకార్యాలలో పాల్గొని తన ప్రతిభను ప్రదర్శిస్తున్నాడు. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలలో మంగళ వాయిద్యాలు వినిపించేందుకు సంప్రదించవచ్చని కుటుంబ సభ్యులు తెలి పారు. సంప్రదించాల్సిన దూరవాణి సంఖ్య: 9440359400.

## కోటకాడపల్లె సచివాలయంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### సేవల్లో వేగం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి



**మదనపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 08:** అన్నమయ్య జిల్లా పెద్దమండెం మండలం కోటకాడపల్లె గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, సిబ్బంది హాజరు, ప్రజలకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వ హణ, వినతులు--ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సచి వాలయ సిబ్బంది ప్రతిరోజూ సమయానికి విధులకు హాజరై హాజరు నమోదు విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ విధానం సక్రమంగా అమలు చేస్తే సేవలలో పారదర్శకత, బాధ్యత మరింత పెరుగుతాయని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతు లు, ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. గ్రామస్థుల సమస్యలపై ప్రతి సిబ్బంది బాధ్యతతో స్పందించాలని పేర్కొన్నారు. భూ రికార్డులు, భూమి నమోదు పత్రాలను పరిశీలించిన కలెక్టర్ వాటిని సక్రమంగా నవీక రించాలని అధికారులకు సూచించారు. భూ వివరాలు స్పష్టంగా ఉంటే వివాదాలు తగ్గి ప్రజలకు సేవలు సులభంగా అందుతాయని తెలిపారు. సచివాలయంలోని అన్ని శాఖల వివరాలను నవీకరించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్క రించాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిం చి అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు, మండల అభివృద్ధి అధికారి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నమండెం మండలంలో రహదారి భద్రతపై కలెక్టర్ తనిఖీ

### కూడళ్లలో దీపాల ఏర్పాటు, రహదారి పక్కల పొదల తొలగింపుకు ఆదేశాలు



**అన్నమయ్య జిల్లా, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 08:** అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలంలో రహదారి భద్రతకు పటిష్ట చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని పలు ప్రాంతాలలో ఆకస్మికంగా పర్యటించి రహదారి భద్రతకు సంబంధిం చిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వేగ నియంత్రణ గడ్డలు ఏర్పాటు చేసిన ప్రాంతాలు, రహదారులపై సూచిక బోర్డులు, కూడళ్లలో దీపాల ఏర్పాటు, మలుపుల వద్ద భద్రతా ఏర్పాట్లు ఉన్నాయా లేదా అనే అంశాలను పరిశీలించారు. హైవేకు కలిసే గ్రామీణ రహదారులపై, మలుపుల వద్ద రహదారి ఇరువైపులా పెరిగిన చెట్లపొదలను తొలగించాల ని అధికారులకు సూచించారు. మండల పరిధిలో సుమారు నలభై ప్రాంతాలలో వేగ నియంత్రణ గడ్డలు ఉన్నాయని అధికారులు వివరించారు. ముఖ్య కూడళ్లలో, మలుపుల వద్ద, వేగ నియంత్రణ గడ్డలు ఉన్న ప్రాంతాలలో తప్పనిసరిగా సూచిక బోర్డులు మరియు దీపాల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రహదారి ప్రమాదాల ను తగ్గించేందుకు రవాణా, పంచాయతీ, విద్యుత్తు, పోలీసు తదితర శాఖలు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొని రహదారి భద్రతను బలోపేతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబం ధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

### రెండు కుటుంబాలకు 62 వేల రూపాయలు అందజేత



**శాంతీపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 08:** కుప్పం నియోజకవర్గం శాంతీపురం మండలం కర్లగట్ట గ్రామపంచాయతీ పరిధిలో ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రెండు చెక్కులను బాధిత కుటుంబాలకు బుధ వారం అందజేశారు. మొత్తం 62 వేల రూపాయల విలువైన చెక్కులను సంబంధిత కుటుం బాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... అవసరంలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి సహాయం అందించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పార్టీ నాయకులు చంద్ర,రుద్రప్ప,యూనిట్ ఇంచా ర్జ్ గిరి, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు మురుగేష్, బూత్ కన్వీనర్లు మురుగయ్య, రమణతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143